# SWETCHA GORA EYE BANK

Established by **Vasavya Mahila Mandali**

*Life Member – Eye Bank Association of India*

*Membership No.Inst-L-763*

**Nasthika Kendram, Benz Circle, Vijayawada-520 010 A.P.**

**E-mail:**drgsamaram@gmail.com **Ph:** 9704020303, 8374844977

**Website:**www.swetchagoraeyebank.org

| *Founder President* | *President* | *Secretary* | *Executive Director* |
|---|---|---|---|
| **Chennupati Vidya ExMP** | **Dr B Keerthi** | **G Rashmi** | **Dr G Samaram** |


ప్రచురార్థం

## ముగిసిన నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు

**– విజయవాడ 8.9.2023**

"నేత్రదానం గురించి అపోహలు విడనాడాలి. నేత్రదానం మహోన్నతమైనది. ఒక వ్యక్తి మరణించగా అతని నేత్రాలను దానం చేయడంతో ఇద్దరి అంధుల జీవితాలలో వెలుగు వస్తుంది. నేత్రాలు అమూల్యమైనవి. వాటిని మట్టిపాలు, బుగ్గిపాలు చేయవద్దు" అని ప్రముఖ విద్యావేత్త, నలంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీమతి యం.అనురాధ స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ నిర్వహించిన నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు నేత్రదానం ఉద్యమంలో భాగస్వాములు అయితే వారి ఆలోచనలతోనూ నేత్రదాన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయగలరన్నారు. నేత్రదానం అన్ని దానాల్లోకంటే విశిష్టమైనదన్నారు. అవగాహన రాహిత్యం వల్లనూ నేత్రదానానికి ముందుకు రావడం లేదని అన్నారు. నేత్రదానం గురించి విస్తృత ప్రచారం జరగాలన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ 900 రెండు కళ్ళు అంధులకు చూపుని ప్రసాదించి అంధత్వ నివారణలో భాగస్వాములవడం ఎంతో ప్రశంసనీయమన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥సమరం ఈ పక్షోత్సవాల నివేదికను సమర్పించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన వాసవ్య మహిళా మండలి కార్యదర్శి శ్రీమతి రశ్మి మహిళలు నేత్రదాన ఉద్యమంలో భాగస్వాములు అయితే నల్లగుడ్డు అంధత్వం అతి త్వరితంగా తొలగింపబడుతుందన్నారు. ఈ పక్షోత్సవాల ముగింపు సభలో స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్‌కు తమ అమూల్యమైన సేవలందిస్తున్న డా॥మనోహర్‌గారికి, పాటల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన గాయకులు శ్రీ మల్లిక్‌గారికి, శ్రీ సూర్యనారాయణగారికి సముచిత రీతిన సన్మానం చేసారు. తొలుత స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ మేనేజర్ సభకు స్వాగతం పలకగా డా॥మారు వందన సమర్పణ చేసారు.